దివ్యాంగుల పట్ల వివక్ష తగదు : సీనియర్ సివిల్ జడ్జ్ విజయ కళ్యాణి

విశాలాంధ్ర-కొత్తవలస: దివ్యాంగుల పట్ల అనుచితంగా ప్రవర్తించరాదని సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె విజయ కళ్యాణి అన్నారు. కొత్తవలస మండలం మంగళపాలెం గ్రామంలో గురుదేవా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరికో సంస్థ సహకారంతో దివ్యాంగ బాలబాలికలకై ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల అనాథల పట్ల వివక్ష చూపరాదని అలా చేసినట్లయితే చట్టరీత్యా వారు శిక్షార్హులని తెలిపారు. వారి పట్ల అనుచితంగా అనైతికంగా ప్రవర్తిస్తే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. సదరం సర్టిఫికెట్లు ,ఆధార్ కార్డు జారీలో లోపాలు వంటి ఏ సమస్యలు ఉన్నా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ విజయనగరం వారిని సంప్రదించవచ్చునని తెలియజేశారు.అనంతరం వీర్కో సంస్థ జనరల్ మేనేజర్ టీ ప్రవీణ, గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఆర్ జగదీశ్వర్ రావుఆధ్వర్యంలో కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేసినారు.

గిరి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

ఎమ్మెల్యే బేబీ నాయన కు సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ వినతి

విశాలాంధ్ర-బొబ్బిలి: మండల పరిధిలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలైన కృపవలస. దీవెనవలస. రామన్న వలస. సీయోను వలస. చిన్న అక్కేనావలస తదితర గ్రామాలలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు తగిన పరిష్కారం చూపాలని కూటమి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే కే రంగారావు (బేబినాయన) కు సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. వినతి సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, నియోజకవర్గ కార్యదర్శి కండాపు ప్రసాదరావు లు ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ గిరిజన గ్రామాలను దగ్గరలో ఉన్నటువంటి పంచాయతీల్లో చేర్చాలని. అలాగే కొన్ని గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేక ఆ గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని. కొన్ని గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు వేధింపులు ఆపాలని కోరారు. ఎమ్మెల్యే బేబీ నాయన స్పందిస్తూ ఆరు నెలల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి విద్యుత్ సౌకర్యానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులతో మాట్లాడుతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఅలమండ ఆనందరావు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. కోట అప్పన్న. సిపిఐ మండల నాయకులు బిహేన్. లచ్చన్న. జీరా.కన్నయ్య. పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి గా బొత్స ... భవిష్యత్ విశాఖతో ముడిపడేనా?

విశాలాంధ్ర-విజయనగరం: సీనియర్ నేత బొత్స సత్యనారాయణ విజయనగరం రాజ కీయాలకు దూరం కానున్నారా? ఆయన భవిష్యత్ రాజకీయాలకు విశాఖపట్నం వేదిక కానుందా? అంటే అవుననే తాజా రాజకీయ పరిణామాలు చెపుతున్నాయి. తాజాగా బొత్స పేరును ఉమ్మడి విశాఖపట్నం స్థానిక సంస్థల.ఎమ్మెల్సీ అభ్యర్థి గా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఖరారు చేయడంతో బొత్స రాజకీయ మార్గం మరో మలుపు తిరగబోతోందని తెలుస్తోంది. బొత్స రాష్ట్ర రాజకీయాలకు పరిచయం అక్కరలేని పేరు. రాజకీయ చాణక్యునిగా పేరొందిన బొత్స సత్యనారాయణ ఏ పార్టీలో వున్నా తనదైన ముద్ర ఆయన సొంతం. కాంగ్రెస్ పార్టీ పార్టీ అయినా, వైసిపి లోనైనా విజయనగరం జిల్లాకు బొత్స పేరు పర్యాయపదంగా మారిందనడం అతిశయోక్తికాదు. 1999లో దేశం యావత్తూ ఎన్డియే గాలి వీస్తున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గా గెలపొందిన ఐదుగురు ఎంపిలలో బొత్స కూడా ఒకరు.వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో భారీ పరిశ్రమల శాఖ, పంచాయతీ రాజ్ గృహ నిర్మాణ శాఖ, రవాణా, మార్కెటింగ్ శాఖామంత్రిగా పనిచేశారు. అంతేకాక ఎపిసిసి బాధ్యతలు నిర్వహించారు కూడా రాజశేఖరరెడ్డి మరణానంతర పరిణామాలతో రోశయ్య తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి గా బొత్స పేరుకూడా బహుళ ప్రచారంలోకి వచ్చింది.2015లో వైసీపీ లో చేరిన బొత్స 2019లో చీపురుపల్లి నుంచి మూడవ సారి విజయం సాధించి జగన్మోహన్ రెడ్డి మంత్రి వర్గంలో పురపాలక శాఖామంత్రి, విద్యాశాఖా మంత్రి గా పనిచేసారు.తాజా అసెంబ్లీ ఎన్నికల లో చీపురుపల్లి నుంచి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు చేతిలో 11,971ఓట్ల తేడాతో ఓటమి చెందారు.ఆయన భార్య బొత్స ఝాన్సీ లక్ష్మి విశాఖపట్నం ఎంపిగా బరిలోకి దిగడంతో బొత్స కూడా మొన్నటి ఎన్నికల లో విశాఖవైపు కూడా దృష్టి పెట్టారు. ఎన్నికల తరువాత ఎక్కువగా విశాఖ లోనే వుంటూ వచ్చారు. జిల్లా లో చోటు చేసుకున్న పరిణామాలపై అడపాదడపా మీడియా సమావేశాలో స్పందిస్తూ వస్తున్నారు. దీంతో ఈ ఎన్నికలలో ఓటమి తరువాత ఆయన రాజకీయ భవిష్యత్ పై సొంత జిల్లా లో అనేక ఊహాగానాలు సాగుతూనే వున్నాయి. రాష్ట్ర స్థాయి నాయకునిగా, ఉత్తరాంధ్రలో బలమైన సామాజిక వర్గ నేతగా పేరున్న బొత్స ప్రతీ రాజకీయ కదలిక అత్యంత ఆసక్తికరమన్నది అంతా ఎరిగినదే.అందుకే ఆయన రాజకీయ భవిష్యత్ పై విజయనగరం జిల్లాలో సహజంగానే చర్చలు జరిగాయి.పార్టీని వీడతారనీ,పార్టీ మారితే ఎందులో చేరతారనేవరకు ఊహాగానాల సాగాయి. వీటన్నింటికీ ఫుల్ స్టాప్ పెడుతూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి గా బొత్స పేరు ఖరారు చేసారు. విశాఖ జిల్లా టిడిపి బిగ్ లీడర్స్ ధాటికి ధీటుగా బొత్స వంటి నాయకుని ఆవశ్యకత అవసరమనేది కూడా వైసీపీ అధిష్టానం ఆలోచన కావచ్చు. ఇక విశాఖ జిల్లా స్థానిక సంస్థలలో వైసిపి బలం పరంగా చూస్తే బొత్స విజయానికి అడ్డంకులేవీ లేదనేది స్పష్టం.అటుపై జరిగే భవిష్యత్ రాజకీయాలలో విశాఖలో బొత్స తనదైన మార్కుతో పార్టీని ముందుకు నడిపిస్తారని రాజకీయ విశ్లేషకుల అంచనా.మొత్తం మీద ఉక్కునగరంలో బొత్స భవిష్యత్ రాజకీయ ప్రయాణం సర్వత్రా ఆసక్తి రేపుతున్నాయి.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీగా వకుల్ జిందాల్, ఐపిఎస్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు సిబ్బంది ఒక్కొక్కరితో సమావేశమై, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు.పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరు వ్యక్తిగతంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి తమ వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలు విన్నవించుకోగా, వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. సిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానన్నారు. తనకు వచ్చిన విన్నపాల్లో పోలీసు సిబ్బంది బదిలీలు, ప్రమోషన్స్, అనారోగ్య పరమైన సమస్యలు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలను నిలిపివేయాలని కోరుతూ వచ్చినవే ప్రధానంగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ సిఐ ఈ. నర్సింహమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులు క్షేమమే...!

- ఏ విధమైన ప్రాణాపాయం లేదు
- హాస్పటల్ వైద్యాధికారిణి నీలా

విశాలాంధ్ర-శృంగవరపు కోట: శృంగవరపు కోట ప్రభుత్వ ఆసుపత్రిలో లవ్ అండ్ లైట్ సంస్థలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కారణంగా ఆసుపత్రిలో చేరిన విషయం విధితమే. ఈ విషాహారం వల్ల 18 మంది చిన్నారులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరికి ఏ విధమైన ప్రణాపాయం లేదని హాస్పిటల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. విషయం తెలుసుకొన్న ఇందుకూరి రఘురాజు ఆసుపత్రిలో విద్యార్థులను పరావర్శించి వారికి మంచి వైద్యం అందేలా చూడాలని వైద్యుల్ని కోరారు. వీరితోపాటు ఎంపీపీ, వార్డ్ మెంబర్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ హిమబిందు పాల్గొన్నారు. ఏపీ రాష్ట్ర గిరిజన జేఏసీ ఉపాధ్యక్షులు తుమ్మి అప్పలరాజు దొర మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం గిరిశిఖరాలలో నివసిస్తున్న పేద గిరిజన ప్రజలకు సరైన పాఠశాలలు వైద్య వసతి లేక పోవడంతో లవ్ అండ్ లైట్ సొసైటీ వారు మంచిమాటలు చెప్పి డోనర్స్ దగ్గర నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి ఎందుకు పనికిరాని ఒక

ఇంట్లో సంస్థను నడుపుతూ పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. లవ్ అండ్ లైట్ సంస్థలో ఫుడ్ పాయిజన్ అయిన 42 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రతి అధికారి ప్రతి వైద్యుడు వెళ్లి పరామర్శించి అవసరమైన టెస్ట్ లు చేయించి ప్రతి పిల్లవాడి భవిష్యతుకు పునాదులువేయాలని కోరారు. ఈ సందర్భంగా గిరిశిఖర గ్రామాలకు రోడ్లు పాఠశాలలు మంచినీరు వంటి కనీస అవసరాలను ప్రభుత్వం తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్‌కు ఈ విషయాన్ని నా బాధ్యతగా తీసుకెళ్తానని తమ్మి అప్పలరాజు దొర తెలియజేశారు. బాధిత విద్యార్థి తండ్రి కన్నయ్య మాట్లాడుతూ మాకు ఏ విధమైన సౌకర్యాలు లేకనే మా బతుకులు ఏం ఏమైనప్పటికీ మా పిల్లల జీవితాలు బాగు పడాలనే మా వద్దకు వచ్చిన లవ్ అండ్ లైట్ సంస్థ ప్రతినిధులు మీ పిల్లలకి విద్య, వసతి, భోజనం, బట్టలు తదితర అన్నీ ఉచితంగా ఇస్తామని మీ పిల్లల భవిష్యత్ మాదే బాధ్యతని మమ్మల్ని అడిగినందుకు తాము అక్కడ చేర్చినట్టు చెప్పారు. ఇప్పటికైనా మా గ్రామానికి ఒక స్కూలుని మా గ్రామానికి రోడ్డుని మంజూరు చేయాలని మా జీవితాలు మా పిల్లల జీవితాలు పట్టించుకోమంటూ మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వారి బాధను తెలియజేశారు.

డిమ్స్ కంప్యూటర్స్ 32వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నేటి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ చాలా ముఖ్యమని వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ ఆలవెల్లి శేఖర్ అన్నారు. శుక్రవారం డిమ్స్ కంప్యూటర్స్ కార్యాలయంలో జరిగిన వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విదేశాలలో స్థిరపడాలనే విద్యార్థులు కంప్యూటర్ విద్యలో ప్రావీణ్యం సంపాదించాలన్నారు. 32 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగాలు సాధించి దేశవిదేశాల్లో స్థిరపడినట్లు సంస్థ అధినేత కె.ఎస్.బి.కె.రాజు (డిమ్స్ రాజు) తెలిపారు. జిల్లాలో ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందిన ఏకైక శిక్షణ సంస్థ డిమ్స్ కంప్యూటర్ అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఫ్యాకల్టీ సురేష్, భవాని,సంధ్య వాసవీ క్లబ్ అధ్యక్షుడు చెన్నా బుచ్చి జనార్ధనరావు, కోశాధికారి విజ్జపు విజయ్ కుమార్, గుంపిన నారాయణరావు, సముద్రాల నాగరాజు, ఏవిఎస్‌కుమార్, తమ్మాన మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ ఏర్పాటు చేసిన 32 సంవత్సరాల ప్రత్యేక కేక్ ను డిమ్స్ రాజు కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

ఘనంగా పింగళి వెంకయ్య 148 జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాజాం : మన జాతీయ పతాక రూపకర్త స్వాతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు, రాజాం రెడ్‌క్రాస్, మానవతా ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవిత చివరి క్షణం వరకు పాటుపడిన పింగళి వెంకయ్య జీవితం మనందరికి ఆదర్శం. జాతీయ జెండాను రూపొందించడానికి విశేష కృషి చేసి, ఈరోజున భారతీయులు అందరూ గర్వంగా నమస్కరించే మువ్వన్నెల జెండాను అందించారని వక్తలు కొనియాడారు. అంతేకాక దేశ స్వాతంత్ర్యం కోసం నిస్వార్థంగా పోరాడి ఎందరికో స్ఫూర్తిని అందించిన మహనీయుడిని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాజాం రెడ్‌క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, తహసీల్దార్ యస్. కృష్ణంరాజు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ స్వప్న హైందవ, పెంకి చైతన్యకుమార్, మక్క అప్పలనాయుడు, గట్టి పాపారావు, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ, నడికుప్పల తారకేశ్వరరావు, పిడుగు సూర్యారావు, ఊళ్లకుల నీలకంటేశ్వర యాదవ్, యామన భాస్కరరావు, బార్ అసోషియేషన్ వైస్ ప్రెసిడెంట్ జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు ప్రచార రథం ప్రారంభం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదుకు ఇంకా నాలుగు రోజులు ఉన్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ప్రారం భించిన ఈ బృహత్తర కార్యక్రమం గురించి అందరికీ తెలియజేసేలా జనసేన మండల పార్టీ అధ్యక్షులు జలపారి అప్పడుదొర ఆధ్వర్యంలో ముస్తాబైన ప్రచార వాహనాన్ని జనసేన నాయకులు లోకం ప్రసాద్ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు.క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండటం కార్యకర్తకు శ్రీరామ రక్ష అని నేను జనసేన క్రియాశీలక సభ్యుడినని గర్వంగా చెప్పుకునేందుకు సభ్యత్వం ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలు, సభ్యత్వ నమోదుకు అవసరమైన డాక్యుమెంట్లు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసమేనని జనసేన మండల అధ్యక్షులు జలపారి అప్పడుదొర(శివ) తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు గుడివాడ జమరాజు, మాదేటి ఈశ్వరరావు, అల్లాడ జగదీష్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు కలలు సాకారం చేసుకోవాలి

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల : విద్యార్థులు కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సూచించారు. నెల్లిమర్లలోని సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్య, నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే అందజేశారు. ఉన్నత విద్యను అందరికీ చేరువ చేసేదిశగా ముందుకు వెళతామని చెప్పారు. ఈ కళాశాలలో చదివిన వారు జీఆర్ఎ ట్రోఫెల్ రాసి స్కాలర్ షిప్ ద్వారా అమెరికా వెళ్లేవిధంగా కృషి చేయాలని చెప్పారు. ఈ కళాశాలకు అదనపు తరగతి గదులు మంజూరుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా అబ్బాయిలు గంజాయి జోలికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. దీనిపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ఇకపై ప్రిన్సిపాల్ ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పోలీసు శాఖకు అలర్టు చేశానని చెప్పారు. గంజాయి తాత్కాలికంగా మత్తును ఇవ్వచ్చుకాని అది మీ జీవితాన్ని సర్వనాశనం చేస్తుందని చెప్పారు. కొంతమంది ఆకతాయిలు కళాశాల వద్ద తమ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని, పోలీసులు చర్యలు చేపట్టేలా చూడాలని విన్నవించారు. ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో చైర్ పర్సన్ బంగారు సరోజిని, కూటమి నాయకులు కడగల ఆనంద్ కుమార్, లెంక అప్పలనాయుడు, గేదెల రాజారావు, అంబళ్ల అప్పలనాయుడు, యడ్ల గోవింద్, రవ్వా నాని, నల్లి చంద్రశేఖర్, ఎంఎం నాయుడు, గదల అచ్చిం నాయుడు, పొంద్రింకి సత్యవతి, అవనాపు సత్యనారాయణ, బంగారు భానుప్రకాష్, బైరెడ్డి కళ్యాణ్, మహంతి శ్రీహరి, పంచాది కిరణ్, పోతల రాజప్పన్న పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో తెట్టంగి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఆవరణ లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ జరిగింది. వీటిని రాష్ట్ర బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నడూ లేని విధంగా పేదవిద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల కోసం అనేక రకాలుగా మార్పులు తీసుకొచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే చెల్లిందని కొనియాడారు. కార్యక్రమంలో వైకాపా మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు, మండల విద్యాశాఖ అధికారి మజ్జి శ్రీనివాసరావు, నియోజకవర్గ ఐటీడీపి అధ్య క్షులు నాగులపల్లి నారాయణరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు జి లక్ష్మునాయుడు గ్రామ సర్పంచ్. ఎంపీటీసీ సభ్యులు. ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలి



విశాలాంధ్ర-నెల్లిమర్ల: కార్మికులకు కనీస పింఛను ఇవ్వాలని ఎఐటియుసి నాయకులు మొయిద పాపారావు, సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. నెల్లిమర్లలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన పోస్టు ఆఫీసు వద్ద శుక్రవారం ఈపిఎఫ్ ఉద్యోగ కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లగా ఈపిఎఫ్ కనీస పింఛను రూ. 9వేలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నా కేంద్రంలోని మోడి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన భగత్ సింగ్ కొరియా కమిటీ, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలు ఈపిఎఫ్ పింఛను పెంచాలని సిఫార్సు చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఏ పక్షాలు మోడిపై ఒత్తిడి తీసుకొచ్చి ఈపిఎఫ్ పింఛను పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈపిఎఫ్ పింఛను రూ.9వేలకు పెంచాలని కోరుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఈనెల 6, 7, 8 తేదీలలో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు కాళ్ల అప్పలసూరి, కాంగ్రెస్ నాయకులు కనకల పద్మనాభం, లెంక వెంకటప్పడు పాల్గొన్నారు.

మణికంఠ కుటుంబానికి న్యాయం చేస్తాం

ఎమ్మెల్యే బేబీ నాయన హామీ తో ఆందోళన విరమణ

విశాలాంధ్ర-బొబ్బిలి: బొబ్బిలి నుండి రాజాం,శ్రీకాకుళం,వెళ్లే ప్రధాన రహదారి పట్టణం 8వ వార్డు జయప్రకాష్ స్కూల్ వద్ద నిన్న గురువారం రాత్రి లారీ ఢీకొని సంఘటన స్థల నుంచి తప్పించుకొని వాహనం వెళ్ళిపోతుండగా గొల్లపల్లి వద్ద స్థానికుల వాహనాన్ని నిలిపివేశారు.రోడ్డు ప్రమాదంలో 12,ఏళ్ల బాలుడు మణికంఠ మృతి చెందిన సంఘటన పాఠకులకు విధితమే.బాలుడు మృతి చెందిన సంఘటన స్థలం ప్రధాన రహదారి రోడ్డుపై మృతుడు కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు ఆందోళన చేపట్టారు.మా రోడ్డుపై భారీ వాహనాలు వద్దు వద్దు అంటూ , మా ప్రాణాలు కాపాడండి కాపాడండి అంటూ రోడ్డుపై బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.మా వీధి వైపు వున్న రోడ్లను బాగు చేసినప్పుడే ఈ హెవీ వెహికల్స్ కు దారి ఇస్తామని,లేదంటే హెవీ వెహికల్స్ కు దారి ఇచ్చే ప్రసక్తే లేదని రోడ్డుపై బైటాయింపు చేశారు. ఆందోళన శుక్రవారం ఉదయం నుండి పెద్ద ఎత్తున చేయడం తో స్థానిక డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఐ నాగేశ్వరరావు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన బాలుడు కుటుంబానికి న్యాయం చేస్తామని పోలీసులు నత్తి చెప్పిన ఆందోళన విరమించలేదు. ఆందోళన సంఘటన పైన ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు బేబినాయన సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన మణికంఠ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని, రోడ్డు మరమ్మతులు చేపడతామని ఎమ్మెల్యే ఆందోళనకారులకు హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు మృతుడు కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ అధ్యక్షులు కౌన్సిల్ సభ్యులు శరత్ ఉన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

ఎమ్మెల్సీ రఘువర్మ

విశాలాంధ్ర-దత్తిరాజేరు : విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని పాకలపాటి రఘువర్మ అన్నారు. శుక్రవారం దత్తిరాజేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాముునాయుడు ఆధ్వర్యంలో 10వ తరగతి 2023-24 ఫలితాల్లో పోరలి గ్రామానికి చెందిన రూంకానా భారతి కి 565/600 మార్క్ లు వచ్చినందుకు గాను గొర్తి ఈశ్వర సంస్థ రూ 10వేల రూపాయలు చెక్ ను ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి సాంగత్యం అలవర్చుకుని క్రమశిక్షణతో విద్యను అభ్యశించి మీకు, మీ తల్లితం డ్రులకు పేరు తెచ్చుకుని ఉన్నతస్థాయి కి చేరాలని కోరారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఉపాధ్యాయులు చప్ప అప్పలనాయుడు, సంస్థ సభ్యులు జివిఎస్‌పి కుమార్, ఉషాభాల, కో-ఆర్డినేటర్ బి. అప్పలనాయుడు, ఏపిటిఎఫ్ నాయకులు జోగినాయుడు, రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆంధ్ర ప్రాజెక్ట్ నీరు విడుదల

విశాలాంధ్ర-మెంటాడ: శనివారం ఉదయం 11.30 గంటలకు రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతులమీదుగా మెంటాడ మండలంలోని ఆంధ్ర ప్రాజెక్ట్ సాగునీరు విడుదల చేయనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీబాయి పత్రిక సమావేశంలో తెలియ జేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల ఉద్యోగులు తప్పనిసరిగా హాజరు కాగలరని సూచించారు. ఈ సంవత్సరం సరైన వర్షాలు సమయానికి కురవకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతుండగా ఆంధ్ర ప్రాజెక్ట్ పరిధిలో గల రైతులకు శుభసూచకమని ఆమె తెలిపారు.

నిధుల దుర్వినియోగం ఫిర్యాదుపై డిఎల్‌పివో విచారణ

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం పంచాయతీలో పాలకవర్గం నిధులను దుర్వినియోగం చేసిందని జిల్లా కలెక్టర్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి మోహనరావు శుక్రవారం విచారణ చేసారు. ముందుగా పంచాయతీకి చేరుకున్న ఆయన, ఇవోపిఆర్‌డి శ్రీదేవితో కలిసి ఫిర్యాదు దారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారి ఆరోపణలను, ఆధారాలను స్టేట్‌మెంట్‌గా రికార్డు చేసారు. అలాగే ఫిర్యాదు దారులైన మాజీ సర్పంచ్ సబ్బవరపు సత్యనారాయణ, ఆదినారాయణ, పోలిపర్తి గోవింద తదితరల నుంచి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పంచాయతీలో ఉన్న రికార్డులను పరిశీలన నిమిత్తం విజయనగరం తీసుకువెళ్తున్నామని, పరిశీలన అనంతరం చర్యలు తీసుకుంటామని డిఎల్‌పివో ఫిర్యాది దారులకు వివరించారు. డిఎల్‌పివోతో చర్చించిన వారిలో టీడీపీ నేతలు సుంకరి రామకృష్ణ,మాజీ ఎంపిటిసి జాగరపు వేణు, అప్పారావు తదితరులు ఉన్నారు.

లవ్ అండ్ లైఫ్ సంస్థ పై చర్యలు

బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేశల అప్పారావు

విశాలాంధ్ర-గంట్యాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాలలు రక్షణ, సంరక్షణ కోసం ఏర్పాటు చేయబడిన శిశు సంరక్షణ కేంద్రాలు మరియు బాలల పునరావాస కేంద్రాలు బాలల సంరక్షణ చట్టం ప్రకారం అనుమతి పొంది ఉండాలని అనుమతి లేకుండా నిర్వహించినట్లయితే శాఖా పరమైన కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల చైర్మన్ కేసల అప్పారావు తెలిపారు. గంట్యాడ మండలం రామవరం గ్రామపంచాయతీ శివారు కరకవలస గ్రామంలో ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఆశ్రమంలో దాతలు అందించిన చికెన్ బిర్యాని తినడంతో 42 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనారు. కరకవలస ఆశ్రమంలో విజయనగరం పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామరాజు విశాఖ జిల్లాలతో పాటు ఒరిస్సాకు చెందిన నిరు పేద విద్యార్థులు 46 మంది ఉంటున్నారు అక్కడ భోజనం వసతి పొందుతూ స్థానికంగా ఆయా పాఠశాలలో చదువుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడుతున్న లవ్ అండ్ లైఫ్ సంస్థ లో కలుషిత ఆహారం తిని ప్రాణాపాయ స్థితి నుండి బయటపడిన సంఘటన నేపథ్యంలో జిల్లా మండల స్థాయి అధికారుల సిబ్బందితో కలిసి నిర్వహణ కేంద్రాన్ని మరియు 19 మంది బాలలు చికిత్స పొందుతున్న ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కమిషన్ చైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. లవ్ అండ్ లైఫ్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా కేంద్రాన్ని నిర్వహించ బడుతున్నారని సంబంధిత శాఖ అధికారులు పలుమార్లు వారి అభ్యర్థనను తిరస్కరించి తాఖీదులు జారీ చేసిన పెడచెవిన పెట్టి చట్ట విరుద్ధంగా కేంద్రాన్ని నిర్వహించి బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారని చైర్మన్‌తో పాటు విచారణ అధికారులు గుర్తించారు సంస్థ నిర్వహించడానికి అవసరమగు పత్రాలు కనీస సౌకర్యాలు త్రాగునీరు మరుగుదొడ్లు మరియు ఇతర సౌకర్యాలు లేవని గుర్తించారు ఈ నేపథ్యంలో కేసల అప్పారావు మాట్లాడుతూ శిశు సంరక్షణ కేంద్రాలు నిర్వహించాలని అనుకుంటున్న సంస్థలు తప్పనిసరిగా బాలల న్యాయ చట్ట ప్రకారము అనుమతి పొందాలని తెలిపారు తక్షణమే కేంద్ర నిర్వాహకుల మీద శాకాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి అధ్యక్షులు జి హిమబిందు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ మండల విద్యాశాఖ అధికారులు జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి యాళ్ల నాగరాజు చైల్డ్ లైఫ్ సిబ్బంది అరుణ్ కుమార్ సచివాలయ సిబ్బంది మరియు స్థానిక ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ద్వారా చదువును కొనసాగించాలి

కలెక్టర్ డా. బిఆర్ అంబేద్కర్



విశాలాంధ్ర-విజయనగరం: ఓపెన్ స్కూల్ ద్వారా విద్యాభ్యాసాన్ని కొనసాగించేలా చూడాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. చదువుకోడానికి సార్వత్రిక విద్య ఒక చక్కని అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్నవారంతా పదో తరగతి లేదా ఇంటర్ పరీక్షలను ఓపెన్ స్కూల్‌ద్వారా రాసి, అర్థాంతరంగా ఆగిపోయిన తమ చదువును కొనసాగించవచ్చునని సూచించారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాలపై తన ఛాంబర్‌లో కలెక్టర్ అంబేద్కర్ శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోస్టర్లను ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్ గురించి డిఇఓ ఎన్.ప్రేమ్‌కుమార్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఎటువంటి విద్యార్హతలు లేనివారు, చదువును మధ్యలో వదిలేసిన వారు నేరుగా పదోతరగతి పరీక్షలకు హాజరయ్యేందుకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఒక చక్కని మార్గమని అన్నారు. పదోతరగతి లేదా ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులైనవారు ఇంటర్ పరీక్షలకు హాజరు కావచ్చునని సూచించారు. ఆగస్టు 31వ తేదీ నాటికి 14 సంవత్సరాలు నిండేవారంతా పరీక్షలకు హాజరు కావచ్చునని తెలిపారు. పదోతరగతి లేదా ఇంటర్ పరీక్షలకు హాజరు కావాలనుకొనేవారు ఈ నెల 27వ తేదీలోగా తమ పేర్లను ఆన్‌లైన్లో లేదా ఎంఈఓ కార్యాలయాల్లో రిజిష్టర్ చేసుకోవాలని సూచించారు. రిజిష్ట్రేషన్ ప్రక్రియకు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పదోతరగతి పరీక్షలకు హాజరుకావాలనుకొనేవారు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100, ఇంటర్ పరీక్షలకు రూ.200 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పదో తరగతికి హాజరయ్యే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, దివ్యాంగులు, మహిళలు రూ.900 ఫీజు, ఇతరులు రూ.1300 చెల్లించాలని తెలిపారు. అలాగే ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, దివ్యాంగులు, మహిళలు రూ.1100, రూ.1400 చెల్లించాలని తెలిపారు. ఈ నెల 27వ తరువాత నుంచి సెప్టెంబరు 4వ తేదీవరకు రూ.200 అపరాధ రుసుంతో ఫీజులు చెల్లించవచ్చునని సూచించారు. సమావేశంలో డిఇఓ ఎన్.ప్రేమ్‌కుమార్, జెడ్‌పి సిఇఓ శ్రీధర్‌రాజా, డిఆర్‌డిఏ పిడి ఎ.కళ్యాణచక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు, డ్వామా పిడి జి.ఉమాపరమేశ్వరి, ఆర్ఐఓ ఎం.ఆదినారాయణ, డివిఇఓ ఎస్.భీమ శంకర్, డిసిఎల్ సుబ్రమణ్యం, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతి నాయుడు, అసిస్టెంట్ కంట్రోలర్ టి.సన్యాశిరాజు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పేజీ: 2 విజయనగరం
శనివారం 03, ఆగస్టు 2024

జామి తహసీల్దారుగా కృష్ణలత బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-జామి: జామి మండల తహసీల్దార్ గా ఐ. కృష్ణలత శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఆమె ల్యాండ్స్ అండ్ సర్వే విభాగం కేంద్ర కార్యాలయం (మంగళగిరి) నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ కు డిటి సునీతతో పాటు సిబ్బంది అంతా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిపాలన విషయంలో తనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రధాన సమస్యలపై దృష్టి సారిస్తానని, రెవెన్యూపరమైన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

3, 4 తేదీల్లో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, తైక్వాండో పోటీలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈ నెల 3, 4 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, కాడేట్ తైక్వాండో పోటీలు అనంతపూర్ జిల్లా తాడిపత్రి లో జరగబోతున్నాయి.అందులో జిల్లా నుండి 38 మంది క్రీడాకారులు పాల్గొనబోతున్నారు.కోచ్, మేనేజర్ గా ఎం గగన్ సాగర్ దొర, కె చైతన్య రిఫ్రీ గా కె దీపిక ,వీరికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గురాణ అయ్యలు, సి.హెచ్. వేణుగోపాల్ రావు అభినందనలు తెలియచేశారు. ఈ క్రీడాకారులు ఉత్తమ విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చింది ప్రయత్నం చేయాలని ఆశిస్తున్నామన్నారు.

జూనియర్ కాలేజీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఎమ్మెల్యే లోకం నాగమాధవి

విశాలాంధ్ర-డెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం వినతాడి వాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి చేతుల మీదగా శుక్రవారం పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు డెంకాడ మండలం మాజీ జెడ్ పి టి సి పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణిరాజు మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కాగితాల సత్యనారాయణ రెడ్డి యాదవ సాధికార సమితి కన్వీనర్ కొర్నాన అదిబాబు అక్కివరం సర్పంచ్ కంది కిరణ్ డెంకాడ మండల జనసేన కో-ఆర్డినేటర్ పైల శంకర్ తొత్తిడి ప్రకాష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిందు తుంపర్ల సేద్య పద్ధతిలో ఎక్కువ విస్తర్ణంలో పంటల సాగు

జిల్లా పీడీ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో గల గర్భం గ్రామంలో రైతు మెట్ట భూమిలో వేసుకున్న బిందు సేద్యాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పీడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాయకూరలు, మొక్కజొన్న, ఉద్యానవన పంటలకు చెరుకు మొదలగు పంటలకు బిందు తుంపర సేద్యం వలన తక్కువ నీరు వాడకం వలన పంటలన ఎక్కువ విస్తీర్ణము లో పంటలు వేసుకోవడం వల్ల శ్రమ ఆదా ఎరువులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే సాగు ఖర్చు ఆదా అవుతుందని ఆయన తెలిపారు కావున రైతులందరూ రాయితీ పై వచ్చిన బిందు తుంపర సేద్య పరికరాలను తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ శ్రీనివాసరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రైతన్నే రాజు ఒకప్పుడు మాట, రైతన్నే కూలీ ఇప్పటి మాట...

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో రైతులు వరి నాట్లు వేసేందుకు రాత్రి పగలు అనకుండా పొలాల్లో విశ్రుతంగా పొలాలను ట్రాక్టర్ లతో దమ్ముపట్టి సాగుచేసి నిత్యం పొలాల్లోనే రైతన్నలు తీవ్రంగా శ్రమి స్తున్నారు. పురుషులు ఆకు తీసి కట్టలు కట్టి పొలాల్లో సర్దితే మహిళలు ఆటపాటలతో వరి నాట్లు నాటుతున్నామని ఆమిటి, తెర్లాం రెవెన్యూ లో పనిచేస్తున్న రైతు యలమల ఈశ్వరావు కలిసిన విలేకర్లతో తను తెలిపిన వివరాలలోకి వెళితే... సకాలంలో లో వర్షాలు పడేటప్పుడు వరి నాట్లు వెయ్యకపోతే రైతుకు పంట దిగుబడి తగ్గుతుందని, తోటపల్లి కాలువ నుంచి సకాలంలో రైతులకు నీరు అందిస్తే పంటలు పండి రైతన్నకు కొంత ఊరటనిస్తుందని అన్నారు. అలా కాకుండా వర్షదారణ మీదే ఆదారపడితే ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో రైతు వరి నాట్లు వేసిన దిగుబడి రాక పంట పండే అవకాశలు తక్కువుగా ఉన్నాయని అన్నారు. ఏది ఏమయినా రైతు భూమిని సాగు చెయ్యక తప్పదు కదా, అందుకే నిరంతరం భూమిని నమ్ముకుంటూ దాని మీదే రైతన్న కస్టపడి ఉండక తప్పదు. ఇక అంతా వర్షం కోసం ఆకాశం వైపు చూసి భూమి ని నమ్మడమే తప్ప రైతుకు ఆధారం ఏముంది, సుఖం అయినా రైతులు భరించక తప్పదని భూదేవి నే మాకు ఆధారం అని రైతన్న తెలిపారు.

రామభద్రపురంలో 20 తులాల బంగారం అపహరణ

విశాలాంధ్ర- రామభద్రపురం: మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీరాంనగర్ కాలనీలో గురువారం అర్ధరాత్రి ఒక ఇంటిలో భారీ దొంగతనం జరిగింది. ఇంటి యజమాని పప్పల ఈశ్వరరావు కుటుంబంతో కలిసి రెండు రోజుల క్రితం తిరుపతి వెళ్లారు. ఇది గమనించిన గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి బీరువా పగలగొట్టి లోపల ఉన్న నగలను ఎత్తుకు వెళ్లారు. ఈశ్వరరావు కుమారుడు రాంబాబు తిరుపతి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్నాడు. రాంబాబు గురువారం ఇంటి తాళాలు వేసుకుని బూసాయ వలస లో ఉన్న బంధువుల ఇంటి వద్ద పడుకోడానికి వెళ్ళిపోయాడు. శుక్రవారం ఉదయం యధావిధిగా ఇంటికి వచ్చి చూడగా తలుపులు పగలగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇంటిని పరిశీలించారు. బీరువాలో ఉన్న చీరలు మరికొన్ని వస్తువులు బయట పడేసి ఉన్నాయి.

బాడంగిఇన్చార్జి ఎస్ఐ జయంతి సిబ్బందితో ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. విజయనగరం నుంచి క్లూస్ టీమ్ ను రప్పించి పరిశుప్రాంతాలను గాలింపు చర్యలు చేపట్టారు. క్లూజ్ టీం బీరువా కి తలుపులకు ఉన్న వేలిముద్రలను సేకరించారు రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే జైలుకే...

అనుమానస్పద వ్యక్తుల కదలికలపై నిఘా
తరుచూ పాల్పడితే పిడి చట్టం ప్రయోగిస్తాం
పోలీసు సిబ్బంది, అధికారులు సత్ప్రవర్తనతో మెలగాలి
విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-చీపురుపల్లి : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, గురువారం రాత్రి చీపురుపల్లి పోలీసు స్టేషనును సందర్శించి, స్టేషను ప్రాంగణాన్ని, పోలీసు బిల్డింగ్ లోని గదులను, ప్రాపర్టీ రూం, లాకప్ గదులను పరిశీలించారు. పోలీసు స్టేషను ప్రాంగణంలో సీజ్‌చేసి ఉన్న వాహనాలను పరిశీలించి, ఆయా వాహనాలు ఏ కేసులోనిది తెలిసే విధంగా ట్యాగ్ చేయ్యాలని, రికార్డు మెయింటెయిన్ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషను రికార్డులు, సిడిఫైల్స్ ను తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై, వారు నిర్వర్తిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. పోలీసుశాఖ ప్రతిష్ఠ పెంచే విధంగా సిబ్బంది ప్రవర్తన ఉండాలని, అనైతిక చర్యలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు. తప్పు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. స్టేషనులో పని చేస్తున్న సిబ్బంది ఎప్పటి నుండి పనిచేస్తున్నది, వారు నిర్వర్తిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, స్టేషనులో క్రైమ్ చార్ట్ పరిశీలించి, పోలీసు స్టేషను పరిధిలో ఏ తరహా నేరాలు జరుగుతున్నది, ఏ ప్రాంతంలో జరుగుతున్నది. నేరాల నియంత్రకు పోలీసులు తీసుకున్న చర్యలను అధికారులను అడిగి జిల్లా ఎస్పి తెలుసుకున్నారు. నేరాల నియంత్రకు గస్తీ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషనులో పని చేసే ప్రతీ ఒక్కరికీ చెడు నడత కలిగిన వ్యక్తులు గురించిన పూర్తి వివరాలు తెలియాలన్నారు. గంజాయి వినియోగదారులపై కఠినంగా వ్యవహరించాలని, గంజాయి సేవించి ఎవరైనా పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపే వ్యక్తులను, గంజాయి వినియోగించే వారిని గుర్తించి, వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రకు దాడులు ముమ్మరం చేయాలని, వేరువేరు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టాలన్నారు. అనంతరం, స్టేషనులో చెడు నడత కలిగిన వ్యక్తుల హిస్టరీ షీట్లను జిల్లా ఎస్పిగారు పరిశీలించి, వారిపై హిస్టరీ షీటు నమోదు చేయుటకుగల కారణాలను, ప్రస్తుతం సదరు వ్యక్తి స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై నమోదు అయిన కేసులను, ప్రస్తుతం కోర్టుల్లో వాటి స్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రధాన సమస్యలను అధికారులను అడిగి తెలుసుకొని, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ముందస్తు సమాచారం సేకరించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మహిళల భద్రత, సైబరు నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాశాలలు సందర్శించి, యువతకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం, పోలీసు స్టేషనుకు సంబంధించిన జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, రిసెప్షన్ రిజిస్టర్, సిడీ ఫైల్స్, గ్రేవ్ కేసులను, బీటు బుక్కులను తనిఖీ చేసి, అధికారులకు దిశా నిర్దేశం చేసారు. సైబరు నేరాలను దర్యాప్తు చేసేందుకు దర్యాప్తు అధికారులకు త్వరలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రకు చర్యలు చేపట్టాలని, పట్టుబడిన నిందితులనే కాకుండా అక్రమ రవాణకి కారకులైన ప్రధాన వ్యక్తులను గుర్తించి, అరెస్టు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. కార్యక్రమంలో చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ఈ. నర్సింహమూర్తి, చీపురుపల్లి ఎస్సై కె.కిరణ్ కుమార్ నాయుడు, గరివిడి ఎస్సై ఎల్ దామోదర రావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది హాజరుగా ఉన్నారు.

పంట వేసిన ప్రతి కౌలు రైతుకు రుణం అందాలి

సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్

విశాలాంధ్ర-విజయనగరం: పొలంలో పంట వేసిన ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ నుండి పంట రుణం అందాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు. 70 కోట్ల రుణాలను కౌలు రైతులకు ఈ ఏడాది అందించాలని తెలియారు. సీసీ ఆర్ సి కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ఏడాది రుణం అందించాలని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో జె.సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 13 వేల సీసీ ఆర్ సి కార్డులను కౌలు రైతులకు ఇవ్వడం జరిగిందని, మండల వారీగా ఆ జాబితాలను బాంక్ అధికారులకు పంపడం జరిగిందని తెలిపారు.ఓనర్స్ తీసుకుంటున్నారు కనుక కౌలు దారులకు రుణాలు ఇవ్వలేకపోతున్నామని కొంతమంది బ్యాంకర్లు జేసీ దృష్టికి తెచ్చారు. పంట వేసిన వారికే పంట రుణం పొందే అర్హత ఉంటుందని, కౌలు రైతులందరికీ రుణం వచ్చేలా చూడాలన్నారు. బాంక్ నుండి రుణం పొందిన వారు రుణం చెల్లించకుండానే అదే సర్వే నెంబర్ పై కొత్త రైతు రుణ కోసం వస్తున్నారని, రికవరీ కావడం లేదని బ్యాంకర్లు చెప్పారు . ఇటువంటి సమస్య పరిష్కారం కోసం కొత్త విధానం త్వరలో రాబోతోందని, ధాన్యం కొనుగోళ్ల సమయంలో వారు రుణం పొందిన ఖాతా కే డబ్బులు జమ అయ్యేలా చూస్తామని తెలిపారు. బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారులు కలిసి గ్రామాల్లో రైతుల వద్దకే వెళ్లి. రుణ దరఖాస్తులను తీసుకోవాలని సూచించారు. ఎల్.డి.ఎం అన్ని బ్యాంక్ ల అధికారులకు సర్కులర్ పంపాలని తెలిపారు. సీసీఆర్సి కార్డులు ఉన్న రైతులంతా అర్హులేనని, వారి పై ఎలాంటి అనుమానాలకు తావు లేదని వారికి పంట రుణాలు, పశు రుణాలను అందజేసి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు.

పొలంబడి ఫలితాలు క్షేత్ర స్థాయి కి చేరాలి

పొలంబడి లో నేర్పుతున్న ఉత్తమ అభ్యాసాలు, సాంకేతిక అంశాలు, వాటి ఫలితాలు క్షేత్ర స్థాయి రైతు వరకు చేరాలని సంయుక్త కలెక్టర్ తెలిపారు. బ్యాంకర్ల సమావేశం అనంతరం పొలంబడి పై సమీక్షించారు. ప్రతి మండలం లో పంట వారీగా, ఎంత మంది రైతులు ఉన్నారు, వారిలో కౌలు రైతులు ఎంతమంది ఉన్నారనే వివరాలను సమర్పించాలని తెలిపారు. ప్రతి పొలంబడి కార్యక్రమంలో ఎంత మంది రైతులు హాజరవుతున్నారు, అటెండన్స్, ఫోటోలతో సహా పంపించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి తారకరామారావు, ఎల్.డి.ఎం వివిఆర్ మూర్తి, పలు బ్యాంకుల ప్రతినిధులు, ఏడిఏ లు, ఏఓ లు పాల్గొన్నారు.

మెంటాడ మండలంను సందర్శించిన ఎన్ఐఆర్డిపి సీనియర్ కన్సల్టెంట్ నాగరాజు

విశాలాంధ్ర-మెంటాడ : మండలంలోని అభివృద్ధి ప్రణాళిక పనులు పర్యవేక్షణలో భాగంగా ఎన్ఐ ఆర్డిపి సీనియర్ కన్సల్టెంట్ నాగరాజు గురువారం మొదటిగా మండల పరిషత్ కార్యాలయంలో బిపి డిపి నిధులను కేటగిరి వారిగా అప్లోడ్ చేసిన విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ పనులను వివిధ గ్రామ పంచాయతీలలో పిడబ్ల్యూ వాటర్ స్కీం, రూట్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టం నిర్మాణాలను పరిశీలించారు. మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించి ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పారిశుధ్యం, నీటి వినియోగం పై అవగాహన కల్పించేందుకు ఎక్కువ కృషి చేయడం వలన భవిష్యత్తులో మంచి ఫలితాలు ఉంటాయని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ లక్ష్మీబాయి, పంచాయతీ విస్తరణాధికారి విమల కుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్ పంచాయతీ కార్యదర్శి రామ్ నాథ్ , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలలో అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేయాలి : సీపీఎం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: గిరిజన గ్రామాలలో అత్యవసర వైద్య సేవలను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దిల రమణ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా శుక్రవారం తాసిల్దార్ అరుణకుమారికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినత పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. మండల పరిధిలో అనేక గిరిజన గ్రామాల ప్రజలు అటవీ ప్రాంతాల్లో ఎటువంటి మౌలికసౌకర్యాలు లేకున్నా జీవిస్తున్నారని మన దేశానికి స్వతంత్రం వచ్చి 76 ఏళ్ళు పూర్తి కావస్తున్నా దేశంలోను రాష్ట్రంలోను అనేక రాజకీయపార్టీలు మారుతున్నాయని ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా గిరిజన ప్రజల బ్రతుకుల్లో మాత్రం మార్పు రావట్లేదని ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు అధికారులు స్పందించి గిరిజన గ్రామాల్లో ప్రధానంగా రహదారులు నిర్మాణం చేపట్టాలని వైద్య సౌకర్యం అందేలా బొడ్డవర, దుంగాడ గ్రామాలలో మినీహెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయాలని మండలపరిధిలోఉన్న గిరిజన గ్రామాల్లో గ్రామ పరిశుభ్రత కోసం ఆరోగ్య సమస్యలకు సంబంధించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని దోమతెరలను పంపిణీ చేసి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలని ఇప్పటికే మూల బొడ్డవర, దారపర్తి పంచాయతీల పరిధిలో సకాలంలో వైద్యంఅందక అనేకమంది చనిపోయారని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో విద్య వైద్యంతో పాటు మౌలికసౌకర్యాలు కల్పించి గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని వినతి పత్రాన్ని అందజేశామని ఆగస్టు 15 లోపు అత్యవసర వైద్య సేవలు అవగాహన సదస్సులు గిరిజన గ్రామాలలో చేపట్టాలని లేనియెడల మండల పరిధిలో ఉన్న గిరిజన ప్రజానీకాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెలికాని ముత్యాలు, పోకల భాస్కర్, ఎర్ర ప్రగడ భాస్కర్, బి శంకర్, ఎస్ బుజ్జి, ఎస్ రాము, తదితరులు పాల్గొన్నారు.

రాజాంలో భారీగా అన్న సమాధానం

విశాలాంధ్ర-రాజాం: రాజాం బస్టాండ్ ఆవరణలో వెలిసి ఉన్న శ్రీ నవదుర్గ, శ్రీ సరస్వతి దేవి అమ్మవార్ల దేవస్థానంలో శాకాంబరి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం భారీగా అన్నదానం, ప్రసాదం వితరణ జరిగింది. ధర్మకర్త వానపల్లి నర్సింగరావు, ఈవో కేశవరావు ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సేవకులు కూరాడ వెంకటరావు, సత్యసాయి బృందం కన్వీనర్ లక్ష్మణరావు, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అర్చకులు రామాయణం శ్రీనివాస శర్మ, రామచంద్ర శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకాంబరీ ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి రెండు రోజులపాటు ప్రత్యేకంగా అలంకరించిన కూరగాయలతో ప్రసాదం తయారు చేసి భక్తులకు అందజేసారు. ...

కొత్తగా తయారైనా విద్యుత్ పోల్స్ లో ఐరన్ లేక నాణ్యతాలోపం

తరచూ ప్రమాదాలకు ఇదే కారణాలు..

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో ఇటీవల కొంత కాలం నుంచి విద్యుత్ సరఫరా కోసం వేస్తున్న విద్యుత్ పోల్స్ ను

ఏ కాంట్రాక్టు దారుని వద్ద తీసుకుం టున్నారో కానీ నాస్యత లోపం ఉన్న పోల్స్ తెచ్చి విద్యుత్ అధికారులు లైను లాగేందుకు పోల్స్ పాతుతున్నారు అని, ఈ పోల్స్ వలన ఇటు ప్రజలకు అటు కింద స్థాయి విద్యుత్ అధికారులకు తీవ్రమయినా ప్రమాదాలు జరుగుతున్నాయి అని ప్రజలనుంచి విమర్శనలు వెళ్ళువెత్తుతున్నాయి. ఇటీవల కాలం లో జాతీయ రహదారి ప్రక్కనే ఈ నాస్యత లోపం అయినా పోల్స్ ఎక్కువగా పాతి లైన్లు లాగుతున్నారు. ఆ పోల్స్ లో ఎటువంటి పట్టు లేదని, పటిష్టమైన ఐరన్ వెయ్యకుండా చిన్న ఊసలు లాంటి ఐరన్ వేసి పోల్స్ తయారు చేసి చూడగానే ఎంత గట్టిగ ఉంది ఈ పోల్ అనే విధంగా కనిపిస్తున్నాయి అని, అలా కనిపించే ఈ పోల్ లో ఏ మాత్రం నాస్యత అయినా మెటీరియల్ ఇందులో లేవని, వర్షాలు పడితే గ్రామాల్లో కానీ, రోడ్లపై కానీ విద్యుత్ అంతరాయం అయ్యేటప్పుడు హెల్పర్లు పాతిన పోల్స్ పైకి ఎక్కినట్లు అయితే ఈ తడిసిన పోల్స్ వెంటనే విరిగి పడిపోతున్నాయి. గట్టిగ గాలి వేసిన పోల్ అమాంతరంగా పడిపోయి మూగ జీవులకు కానీ, ప్రజలకు కానీ చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఇవన్నీ తెలిసినప్పటికీ కూడా ఇలాంటి నాస్యత లోపం అయినా పోల్స్ ను విద్యుత్ అధికారులు కాంట్రాక్ట్ దారుని వద్ద తెలిసే తెస్తున్నారా, తెలియక తెస్తున్నారా కానీ ప్రజల ప్రాణాలకు ప్రమాదాలు తరచుగా వస్తున్నాయని ఈ విషయం ఉన్నత అధికారులు గమనించాలి అని, తెర్లాం మండలం మొత్తం మీద ఇటువంటి నాణ్యత లోపం అయినా కరెంట్ పోల్స్ 600 ల కు పైగా గ్రామాల్లో కానీ, బయట రైతుల పొలాల్లో కానీ విద్యుత్ సరఫరా అయ్యే దగ్గర ఇవే ఎక్కువ దర్శనమిస్తున్నాయి అని ఈ పోల్స్ లో కనీసం 6-7 కేజీల ఐరన్ అయినా ఉండదు అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. జిల్లా అధికారులు ఇటువంటి పోల్స్ పై దృష్టి పెట్టాలని విద్యుత్ హెల్పర్లు, ప్రజల ప్రణాలను కాపాడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

తల్లి పాలు బిడ్డకు మేలు

వారోత్సవాల్లో అవగాహన

విశాలాంధ్ర-దత్తిరాజేరు: తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలని ఎం ఎల్ హెచ్ పి జ్యోతి సూచించారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పెదమానాపురం అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తల ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఆధునిక సమాజంలో చాలామంది తల్లులు తమ బిడ్డలకు తల్లిపాలు అందివ్వడం లేదని, ఉద్యోగాలు, బిజీ లైఫ్ కారణంగా పిల్లలకు డబ్బా పాలు అలవాటు చేస్తున్నారని తద్వారా డబ్బా పాలు ప్రభావం శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు వాణిగణపతి, రేణుక, ముత్యాలమ్మ, సంధ్యారాణి, హెల్పర్సు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం సిమెంటు సోఫాల వితరణ

విశాలాంధ్ర-డెంకాడ: డెంకాడ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డెంకాడ గ్రామ భక్తులు రొంగలి కనక సింహాచలం వారి కుమారుడైనటువంటి చంద్రశేఖర్ భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో భక్తులు కూర్చున్నటకు రెండు సిమెంట్ సోఫాలు వితరణ చేశారు ముందస్తు దేవాలయంలో ఉపయోగ కరమైనటువంటివి వారి అవకాశారీత్యా సమర్పిస్తారని తెలియజేశారు ఆలయ అర్చకులు జగన్నాథచార్య స్వామి వారికి కృతజ్ఞత పూర్వక ఆశీర్వాదాలు ఇచ్చి స్వామి అనుగ్రహంతో వారు దినదినాభివృద్ధి చెందాలని మన దేవాలయానికి ఇంకా కైంకర్యాలు చేయాలని కోరారు. ...

తహసిల్దార్ ఎన్ రాజారావుకు వైసీపీ నాయకులు సన్మానం

విశాలాంధ్ర-చీపురుపల్లి : బాడంగి నుంచి బదిలీ పై విచ్చేసి చీపురుపల్లి మండల తహసీల్దార్ గా ఎన్. రాజారావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చీపురుపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం, జడ్పిటిసి ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్దన, వైస్ ఎంపీపీ ప్రతినిధులు కరిమజ్జి శ్రీనివాసరావు నాయుడు, పతివాడ రాజారావు, మాజీ జడ్పిటిసి సభ్యులు మీసాల వరహాల నాయుడు, కర్లాం సొసైటీ చైర్మన్ చందక గురు నాయుడు, అలజంగి సర్పంచ్ రఘుమండ త్రినాధ, పేరిపి సర్పంచ్ కోరాడ పృధ్వి, మాజీ సర్పంచ్లు కంది పాపి నాయుడు, చింతాడ లక్ష్మణ, ఆకులు మహాలక్ష్మినాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనివాసరావు, శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ ఇప్పిలి సూరి ప్రకాష్ రావు (గోవిందా), రామలింగాపురం మాజీ సొసైటీ చైర్మన్ రేవల్ల సత్తిబాబు ఎంపీటీసీలు గిరిడి రామదాసు, కోరుకొండ దాలయ్య, ముల్లు పైడ్రాజు, పాండ్రంకి వాసు, వార్డు మెంబర్లు ఇప్పిలి కృష్ణ, రౌతు పైడ్రాజు, కర్లపు ఆది, గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, శివాలయం డైరెక్టర్ ప్రభాత్ కుమార్, గురాన జన తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గారికి మండలంలో భూ సమస్యలను ఎప్పటికప్పుడు వివాదాలు లేకుండా రాజకీయాలకు అతీతంగా మండలంలో ప్రజలకు త్వరగా పనిఅయ్యేటట్లు చూడవలసిందిగా కోరారు.

ఐసిడిఎస్, హెల్త్ ఆధ్వర్యంలో తల్లిపాలవారోత్సవాలు

విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండ, జామిలలో ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అలమండలో జరిగిన కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విమలకుమారి ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా గ్రామంలో తల్లిపాల విశిష్టతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన గర్భిణీలకు, బాలింతలకు అవగాహనా సదస్సులో సూపర్‌వైజర్‌తోపాటు అలమండ పిహెచ్‌సి హెచ్‌వి ముత్యాలమ్మలు తల్లిపాలు ఎంత ఉపయోగమో వివరించారు. బిడ్డలకు పుట్టిన గంటలోగా తల్లిపాలను ఇవ్వాలని, తల్లి పాలు పిల్లలకు అనేక వ్యాధులనుంచి రక్షణ కల్పిస్తాయని వివరించారు. తల్లిపాలపై ఉన్న అపోహాలు వీడాలని సూచించారు. బిడ్డలకు 6నెలల వరకు తల్లి పాలు ఇవ్వవచ్చన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే జామిలోని అంగన్‌వాడీ కేంద్రం-7లో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు కనక మహాలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి ముగ్గురు దాతలు 1.50,000 వితరణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లిలో నూతనంగా భారీ స్థాయిలో నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి పేర్ల నరసింహమూర్తి 51 116 రూపాయలు కంద్యానా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు 50వేల 116 రూపాయలు ఆకుల స్వామినాయుడు 50వేల చొప్పున ఆర్థిక సహా యాన్ని ప్రకటించారు. శుక్రవారం అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎస్‌విజి శ్రీనివాసరావు అప్పికొండ ఆదిబాబు, లోలుగు రామచంద్రరావు గంట్యాడ విష్ణుమూర్తిలకు భక్తులు 1,52,000 నగదును అందజేశారు.

సచివాలయానికి సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలు బహూకరణ

విశాలాంధ్ర-జామి: మండలం లోని కుమరాం సచివాలయానికి స్థానిక కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం కె.పవన్‌కళ్యాణ్‌ల చిత్రపటాలను అధికారులకు బహూకరించారు. వీటిని డిఎల్‌పివో మోహనరావు, ఇవోపిఆర్‌డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి గోపాల కృష్ణలకు కూటమి నేతలు శుక్రవారం అందజేసారు. ఈకార్యక్రమంలో టిడీపీ నేతలు ఎస్.సత్యనారాయణ, సుంకరి రామకృష్ణ, జాగరపు వేణు, జనసేన నేతలు గోవింద,, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాయిదాపడ్డ వేలంపాట ...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరపాలక సంస్థ అధీనంలో ఉన్న ఖాళీ దుకాణాలకు సంబంధించి నిర్వహించిన బహిరంగ వేలం ప్రక్రియలో పాటదారులు అసమగ్రమైన వివరాలతో హాజరైనందున వేలంపాటను వాయిదా వేయడమైనదని నగర పాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు వెల్లడించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు ఆనుకుని ఉన్న 22 దుకాణాలకు, అలాగే పాత కొత్త ఐడియస్ యంటి షాపింగ్ కాంప్లెక్స్ లో ఖాళీగా ఉన్న షాపులకు బహిరంగ వేలంపాటను నిర్వహించారు. పాటదారులు నిబంధనలను అనుసరించి వేలంపాట ప్రక్రియలో పాల్గొనందున వాయిదా పడింది. ఈ సందర్భంగా కమీషనర్ ఎం ఎం నాయుడు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఖాళీగా ఉన్న షాపులకు బహిరంగ వేలం పాట నిర్వహించడమైనది అన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి షాపునకు ఇద్దరు అంతకన్నా మించి పాటదారులు పాల్గొంటేనే వేలంపాట నిర్వహించబడునని తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు కొన్ని నిబంధనలు అనుసరించాల్సి ఉందని అన్నారు. అటువంటి నిబంధన పై వారికి అవగాహన కల్పించామన్నారు. మరలా శుక్రవారం షాపుల బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది అప్పలరాజు, చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.